
# పంతులు పార్వతీరావు




మోహన్

ఆ పాత పూరిల్లు. ధరాతలంపై "దరిద్ర మంటే ఎలాఉంటుందో చూడాలనుకొంటే, ఆ పూరిల్లు, అక్కడివస్తువులు, మనుషులు చక్కని ఉదాహరణలుగా, కనిపిస్తాయి. అయినా 'దారిద్ర్యం' ఎలా ఉంటుందో " అని ఎందుకు చూడొస్తారు ఎవరైనా?...... 'దరిద్రం' అనేమాటే వీనుల విందుగా లేదని, చెవులు మూసుకొనే మానవులు (దరిద్రులు కానుకోండి. దరిద్రులవింకా దగాచేసి, వారి నోళ్ళుకొట్టి, లక్షలుఆర్జించే ధనికవర్గాలు) దాని దగ్గర చేరి చూస్తారనుకొంటే" చుక్కలుపగలు పొడవాలనుకొన్నట్టే

అందుకేకాబోలు ఆ ఇంటిలో ఒక విచిత్ర - ప్రత్యేకవాతావరణం అలముకుంది. అది భరింప రాని వాతావరణం. ఎప్పుడూ గల - గలమంటూ సందడిగా ఉండే ఇండ్లలోనివసించే, డబ్బున్నమానవుడికి దరిద్రమానవుడికి అది సహించరాని, భరింప లేని వాతావరణం

కాని, విచిత్రమేమంటే, పార్వతీరావు ఆ పూరి ల్లులో, తలకు చేతులాన్చి, తదేకంగా ఒకప్రక్క చూస్తూ. కళ్ళల్లోనీళ్ళు సుళ్ళుతిరుగుతూంటే, అంతు లేని ఆలోచనలతో, మెదడు మొద్దుబారిపోతూంటే ఒకవైపు కడుపులో ఆకలి దహించివేస్తూంటే, వ్యాధితో పీడింపబడుతూన్న 'భార్య' బాధతో మధ్య మధ్య మూలుగుతూ ఉంటే, పన్నెండుసంవత్సరాల 'కొడుకు' ఆకలి - ఆకలి"అని అరచి, నిద్రపోయి అప్పుడప్పుడూ తిరిగి 'నాన్నా "ఆకలి'అని అడుగు తున్నా. అతడా వాతావరణాన్ని సహిస్తూ కూర్చొ న్నాడు. అతడి సహనశీలతకు నిజంగా జోహారు అర్పించాలి.

పంతులుగా ఉద్యోగం చేపట్టిననాటినుండి. నేటి వరకు దాదాపు పదిహేను సంవత్సరాలుగా, తన జీవితంలో మార్పులేదు. ఎదుగూ బొదుగూలేని జీవితం. ఎక్కడో "దేశంలో రాజకీయ సుస్థిరత లేదని" చదివినట్టు జ్ఞాపకమొచ్చింది. తన ఈ దౌర్భాగ్యజీవితంమాత్రం సుస్థిరస్వరూపాన్ని పొంది నదని మెల్లిగా నవ్వుకొన్నాడు. అదినిజంగా నవ్వు కాదు ఏడ్వలేక, ఏమిచేయాలో తెలియక నవ్వే నవ్వు

పార్వతీరావు భార్యపేరు "పద్మజ". ఉద్యోగం దొరక్కపూర్వమే పద్మజతో పార్వతీరావు పెళ్ళి అయ్యింది. కాని పద్మజ అత్తవారింట్లో కాలు పెట్టిన కొన్నిరోజులకే, పార్వతీరావుకు "బడి పంతులుద్యోగం' దొరికింది తనలాంటివాడికి డబ్బు సిఫారసులేని "వెధవకి" అసలు ఉద్యోగం దొరకడమే గొప్పవిశేషం. అది తన అదృష్టం (తను 'మెట్రిక్యులేషన్'లో 'ఫస్ట్‌క్లాస్'లో ప్యాస్ అయ్యి ఉండవచ్చు. అందులకే. భార్య ఆగమనంతో తనకా ఉద్యోగం దొరికినందులకు పార్వతీరావుకు పద్మజంటే వల్లమాలినప్రేమ. తను 'మెట్రిక్యులేషన్' పందొమ్మిది సంవత్సరాల ప్రాయంలో ప్యాస్ అయినా. ఉద్యోగంమాత్రం 'ఐదు' సంవత్సరాల తరువాతే దొరికింది.

ఆనాటినుండి తను ఎన్నో ఆకాశహర్మ్యాలు కట్టేడు. ఉద్యోగం దొరకడమే తరువాయి ముందు చదువు చదవాలని, ఉద్యోగంలో మంచిస్థానం పొందాలని. తల్లిదండ్రులకు - భార్యకు సంతోషం చేకూర్చాలని, ఇంకా ఎన్నో ఎన్నో ఊహలపందిరి అల్లేడు.

కాని వాస్తవములో అలా జరగలేదు. తనకు వచ్చే పంపయాకలతో సంసారము సాగలేక, చాలా భారంగా ఉంది. ఆ ఊళ్ళోనే ఉన్న శెట్టికుమారుడు 'శంకరము' అన్ని అవకాశాలు ఉండికూడ, చదువక ఊరేగుతుంటే కష్టపడి పనిచేయగల సామర్థ్యం పట్టుదల ఉన్నవాడిని. నాకలాంటి అవకాశాలు లేవే అని అసూయతోగాక, బాధతో అలమటించేవాడు.

తాను ఎన్నోసార్లు. ఎన్నోవిధాల కష్టించి ముందు పరీక్షకు ఫీజుకట్టాలని ప్రయత్నించాడు, కాని దేవుడికక్కడ దరిద్రులంటే ఏవగింపు ఏమో'. ప్రతిసారి. ఇంట్లో ఎవరయినా జబ్బుపడటం లాంటి ఏదో ఒక రూపంలో అంతరాయం కల్గేది.

పార్వతీరావు విసిగిపోయి, కొన్నాళ్ళతర్వాత తన ప్రయత్నం మానుకొన్నాడు, కొంతకాలం తర్వాత చూసుకొందాములే అని.

పెళ్లైన ఒక సంవత్సరము తర్వాత, అతడికి కూతురు పుట్టింది అందరి బిడ్డలలాగా తనకూతురు ఎలాంటి సుఖాలకు నోచుకోలేదని, దుఃఖించేవాడు. దరిద్రుడింతకంటే ఎక్కువేం చేయగలడు?

పుట్టకతోనే. దారిద్ర్యము వెంటాడుతున్న తన తల్లిదండ్రులు, కొడుకైనా ఈ దారిద్ర్యంభూతాన్ని తరుముతాడేమో అని ఆశించి, ఆ ఆశ వమ్ము కావటంతో, దిగాలుపడి. భూలోకంపై విరక్తి పొంది కొన్నాళ్ళకు (దేవలోకం కాకపోవచ్చు) నరకంలోకి నడిచారు. దేవుడికక్కడ దరిద్రులంటే ఏవగింపేమో అని ముందుగా తను అనుమానించాడు గాబట్టి పైవిధంగా ఊహించాడు దరిద్రుడి లోకం ఒకటి వేరుగా ఉంటే వినివుండడు. అలాగే ఊహించేవాడు. తనలో కల్గుతూన్న భావ సంచలనానికి, అది, అంతములేని ఆలోచనలకు పెద

## చందా రేట్లు

## ప్రగతి

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| 3 నెలలకు | 6-50 | 7-80 |
| 6 నెలలకు | 13-00 | 15-60 |
| 12 నెలలకు | 26-00 | 31-20 |

—సర్క్యులేషన్ మేనేజర్.


విషై చిరునవ్వు చిందించాడు.

కూతురు పుట్టిన మరో రెండు సంవత్సరాలకు తనకు పుత్రుడు పుట్టాడు. తన్ను 'పున్నామ నరకం నుండి తప్పించడానికి. అసలు తను ఇక్కడే నరకం అనుభవిస్తున్నాడు. మళ్ళీ తనకు 'నరకం' ఉంటుందా" అని నవ్వేశాడు.

కూతురు పంద్రెండు సంవత్సరముల ప్రాయంలో, పెళ్ళిచూపులకని ఎవరో వచ్చారు. కూతురు పెళ్ళి త్వరగా చేయగూడదని, బాగా చదివించాలని, ఇంకా 'అనేకం' ఆశయాలున్నా, తన లాంటి వాడికి అవన్నీ తగవని, చదివినంత మాత్రాన కూతురుకు ఉద్యోగం దొరుకుతుందన్న విశ్వాస మెక్కడుందని, (ఇది పార్వతిగారి స్వార్థముకావచ్చు) అందులోను, కూతురుపుణ్యమా అంటూ మగపెళ్ళివారే స్వయముగా పెళ్ళిచూపులకు రావడం మరీ గొప్ప అని ఈ అవకాశం జార విడుచుకుంటె కూతురుపెళ్ళి అవుతుందో లేదో అన్న భయాందోళనలతో పెళ్ళిచేసేశాడు.

నెమరవేసుకొంటున్న గత స్మృతులకు అంతరాయం కలిగిస్తూ, భార్య 'మూలుగు" మరీ ఎక్కువ కావడంతో, భారంగాలేచి భార్యదగ్గరికెళ్ళి కొద్దిసేపు త్రాగించాడు. ఆమె మొహం చూస్తే తన గుండె చెరువవుతోంది. దాదాపు వారం రోజులనుండి జ్వరంతో బాధపడుతోంది.

ఈరోజే డాక్టరువచ్చి చూశాడు. 'టైఫాయిడ్ డబ్బు అని చల్లగా చెప్పాడు. ఏవో మందులు వ్రాసి ఇచ్చాడు. 'జబ్బు' పరీక్షించాడుగాబట్టి 'డబ్బులు' అంటూ చేయిచాచాడు. కాని ఈ మందులకే డబ్బు తన దగ్గరలేదని డాక్టరునే కొంత అప్పు అడగాలనుకొన్న పంతులు 'ఫీజు ఇవ్వలేనిస్థితిలో ఉన్నానని, క్షమించమని కోరాడు జన్మ జన్మల నుండి వెంటాడుతున్న శత్రువుగా పంతులును కొర కొరా చూసి, చీదరించుకొంటూ ఆట ఆగకుండా విసవిస వెళ్ళిపోయాడు. గురు వంటే బ్రహ్మఅని, విష్ణుఅని ఇంకా అనేకమైన రూపాల్లో పొగిడే పంతులుగారి నేనా చీదరించక పోయిందా డాక్టరు. నవ సమాజంలో పంతులు గార్కి 'పరువు' అంతగాబోలు.

తన జీవితంలో 'ప్రతిఒక్కరి దగ్గర' డబ్బులు కొరకు చేతులు చాచడమె. ఆర్థికంగా తను ఎప్పుడు స్వతంత్రుడౌతాడు. తనకో విషయం జ్ఞాపకం వచ్చింది. 'ఆర్థికంగా పేదవాళ్ళనంతా స్వతంత్రుల చేయుటయే గాంధీగారి లక్ష్యం అదే మాలక్ష్యం కూడా. అదే మా ధ్యేయం" అంటూ గత ఎలక్షన్సు సమయంలో ఒకతను (అభ్యర్థి) ఆ వేశంతో చెప్పుక పోతుంటే. విని, సంతోషించాడు. ఇంకేం నా జీవితం బాగుపడుతుందను కొన్నాడు ఆ అభ్యర్థికే ఓటు వేశాడు. ఆ పూట ఆ అభ్యర్థే విజయాన్ని వరించాడు ఆ అభ్యర్థి పార్టియే ప్రభుత్వము నెల కొల్పింది. కాని జరిగిందేమిటంటె, పంతులుగారు ఓటు చేసి మూడు సంవత్సరాలు మరుగునబడ్డా, పంతులుగారి ఆర్థిక పారతంత్ర్యము అలాగే ఉండి పోయింది.

'తన జీవితంలో ప్రతి ఒక్కరి దగ్గర డబ్బు (అప్పురూపంలో) అడగడం అని" అనుకోవడంతో అతడికొక నిజం తెలిసింది.

ఒకరకంగా ఒకనాడు తన నాన్న చేసిన అప్పులె యిప్పుడు తనని ఈస్థితికి తెచ్చాయి. దయాదాక్షిణ్యాలులేక, కరడుగట్టిన హృదయాలతో, పేద ప్రజల రక్తము పీల్చే ఈ ధనిక వర్గాలపై అతడికి అంతులేని కోపం ఉండేది కాని తనకోపం వల్లఒరి గేదేమిలేదని అతడికి తెలుసు తనకు తెలుసు వారి లాగ అన్యాయంగా "వందలకు" వేలు" లాగడ, ఘోరం అని. కాని చేసేదేముంది. ఎంతగా అప్పు తీయకోరాదనుకొన్నా. అవసరం రానే వస్తుంది. పేదవాళ్ళు మరోమార్గము లేక వందలు తీసుకరావడం జరుగుతుంది. 'అసలు" పేరెత్తకుండా, వడ్డీలపై వడ్డీలు కడ్తూ వేలు లాగడం ధనికులు సాగించడం జరుగుతుంది. వీళ్ళు మేడలు కడ్తూ' పలుకుతుంటారు. వాళ్ళు మురికికూపాల్లో ఉంటూ కుమిలిపోతూ ఉంటారు. ఇది వారిద్దరి మధ్య ఉన్న అవినాభావ సంబంధం.

తండ్రి తెచ్చిన అప్పు తీర్చుటలో ఎన్ని కష్టాలు పడాలో తెలుసు. కాని మళ్ళీ అవసరం వచ్చింది. మళ్ళీ ఆ శెట్టిదగ్గరకు వెళ్ళాడు. డబ్బు తెచ్చాడు. కూతురి పెళ్ళిచేశాడు. ఆ తవారింటికి పెళ్ళిజరిగిన మరునాడే ! కూతురు వెళ్ళిపోయింది. కాని ఆమె పెళ్ళికి మూడు సంవత్సరాల క్రితం తెచ్చిన అప్పు నెల రోజులక్రిందే తీరింది. అది "వడ్డీ" మహాత్మ్యము.

బాధగా మూలుగుతోన్న భార్యను చూశాడు. మళ్ళీ యీనాడు శెట్టిదగ్గరకు వెళ్ళే అవసర మొచ్చింది. కూతురు పెళ్ళితాలుకు అప్పు వడ్డీతో సహా తీర్చగా ఆ తీర్చుటలో వాడు పెట్టిన బాధలు, అన్నమాటలు జ్ఞాపకం వస్తూనే హృదయం కుత కుత లాడింది అవసరమొచ్చినదని మళ్ళీ ఈ నాడు వాడి దగ్గరకు వెళ్ళాలంటే అభిమానం అడ్డొచ్చింది ఉదయం నుండి ఘర్షణ పడుతున్నాడు మనసుతో వాడి దగ్గరకు వెళ్ళాలా. వద్దా అని. మరికొందరి దగ్గర ప్రయత్నం చేశాడు. కాని ప్రయోజనంలేక పోయింది.

'అసువులు ఒక ప్రక్క ఎగిరిపోతుంటె, అభిమానాలేంటి ?" అని మళ్ళీ తనను తానే ప్రశ్నించుకొని, నెమ్మదిగా బయటకు వెళ్ళాడు.

శెట్టిగారు, పంతులను చూస్తూనే. మొహం అష్టవంకలు చేశాడు మానవత్వం లేని ఆ శెట్టి దగ్గరకు వెళ్ళాలంటె అతడి అంతరంగము అంగీకరించలేదు. కాని అంతలోనె భార్య మొహం అగుపించింది అభిమానం మంటగలిపి, శెట్టి ఇంటిలో ప్రవేశించి, భారంగా చేతులు పైకెత్తి నమస్కారం చేశాడు. అతడి ఆ నమస్కారములో ఇమిడియున్న బాధ అతడి అంతరాత్మకే తెలుసు.

ఏం పంతులుగారు అంతా క్షేమమేనా ? అనిఅడిగాడు శెట్టి పంతులుగారిని కూర్చోమనైనా అనకుండా, పంతులు క్షేమం తెలుసుకొనుటలో అతడికున్న ఆతురత కాబోలు అది

ఎక్కడి క్షేమం శెట్టిగారు ! మీలాంటి వారు ఉన్నంతవరకూ మాకు క్షామమే అని చెప్పాలని పించింది, కాని చెప్పలేడిలా !

ఆ అంతా క్షేమమేనండి, కాని .. ఆఁ- అంతేనన్నమాట. ముందుగానే ఊహించాను. అవసరం నీ కిక్కడకు వచ్చింది. 'కావిల" కేనా ? మళ్ళీ అప్పు అడగడానికి వచ్చావూ. ఏంటయ్యా పంతులు ఏం వేశాకోశమను కొన్నావా. నెల రోజుల క్రితమే గద పీడించి. పీడించి. ఎలాగో అప్పు ముట్ట చెప్పావు. మళ్ళీ ఏ మోహం పెట్టుకుని. డబ్బడగడానికి వచ్చావు అని అన్నాడు శెట్టి.

ఒక్క ఉదుటున వాడిపై లంఘించి, పీడించ బడ్డదెవడో. ఆ పీడనలో నిత్యం ఏడ్చిందెవడో తెలుపాలన్న ఆవేశం కెరటాలుగా ఎగిసింది. కాని తమాయించుకొని, దిక్కుమోహంవేసి

అలా అనకండి. చాలా ఇబ్బందిగా ఉన్నాను. ఇంట్లో "నా భార్య" జబ్బుతో మంచముపట్టి. పూర్తిగా కృశించి. మృత్యు ముఖంలోకి వెడుతుందా అన్నంత హీనమైన స్థితిలో ఉందండి. మీరు సహాయం చెయ్యకపోతే ఘోరం జరుగుతుం

దండి అని బాధగా అన్నాడు.

శెట్టి మొహమంతా చిట్లిస్తూ, "నీకంటిసాకులు ఇలాంటివి ఇంతవరకు ఎన్నో చెప్పావ్. పెళ్ళి పెటాకులంటూ ఒకమారూ రోగమంటూ మరొక మారూ ఇలాగే చెప్తూవస్తున్నావ్. అసలు నీకు అప్పుయిచ్చి, మమ్మల్నెందుకు బాధపడమంటావ్. చెప్పులు అరిగి పోయేలా నీ యింటికి పంపడానికి ఒక నౌకరును నియమించాలి. డబ్బు తీసుకొన్న తరువాత తొందరగా ఇచ్చే అలవాటే నీ కసలు లేదు. ఇప్పుడు డబ్బు మాత్రం ఇవ్వను."అని ఖచ్చితంగా చెప్పాడు

పంతులు కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి శెట్టి ఆ మాదిరి మాట్లాడుతుంటే, తన హృదయం వ్రయ్యలై పోతుంది. తను తొందరగా డబ్బు అతనికి ఇవ్వలేదు. రకరకాల ఇబ్బందులతో బాధపడ్తూ. తను ఎలాగో నర్ది ప్రతినెలా కొంత డబ్బు ఇచ్చేవాడు, ఎప్పుడో ఒకప్పుడు తప్పి పోవటం జరగేది. 'అసలు పైని" వడ్డీ. భయంకరంగా పెరుగుతూ 'అసలును మించిపోతే తనుతొందరగా ఎలా తీర్చగలడు. నెలజీతం రాక పూర్వమే ఇంటిలో తిష్టవేస్తే తనేం చేయగలడు, 'ప్రజా శ్రేయో రాజ్యం" స్థాపించాలను కొన్న ప్రభుత్వం. "అర్ధ యుగం' గడచిన తర్వాతే నెల జీతం అందిస్తుంది.

తను అసమర్థుడు, అసహాయుడు. ఏమి చేయలేనివాడు మరో మాట అతని నోటినుండి పెగల్లేదు. తటాలున అటునుండి నడిచి, కొద్దిదూరం వెళ్ళి అంతవరకు ఆపుకొన్న దుఃఖాన్ని వెలిగక్కాడు.

రాత్రి తొమ్మిదిగంటలు కావస్తోంది. రేడియోలో. దారిప్రకన ఉన్న ఒకరింట్లో గ్రీన్‌విచ్ మీన్ టైమ్ తెల్పుతూ. టంగ్ టంగ్‌మంటూ గంట మ్రోగుతోంది. "నీ భార్య అంతరించే ఆఖరు క్షణాలు సమీపిస్తున్నాయి" అని హెచ్చరించినట్లు పొడసూపాయి ఆ గంటలు పంతులు పార్వతీరావు గార్కి. గబగబా అడుగులపై అడుగులువేస్తూ ఇంటిమొహం పట్టాడు.

బాబు అక్కడే నేలకర్చుకొనిపోయి నిద్రపోతున్నాడు. గత మాసములో నెల జీతం వస్తూనే కొద్దిగా మిగిలివున్న అప్పును పూర్తిగా ఇచ్చేశాడు, మళ్ళీ ఆ కొద్దిలో ఏదైనా కొద్దిగా ఇంకను మిగిలించి ఉంచితే అది పెరిగి పెద్దదవుతుందని. నెల జీతంలో మిగిలిన మరికొంత డబ్బు కొట్టువాడు లాక్కున్నాడు. పూర్తి డబ్బు చెల్లించేదాకా 'సరకు' ఇవ్వనన్నాడు కొన్నిరోజులు ఎట్లాగో వర్దేసు. కాని రెండురోజులనుండి బాబు, తను పస్తు. ఇంట్లో ఒక్క ధాన్యపుగింజైనా లేదు.

భార్య దగ్గరకు వచ్చాడు మృత్యురేఖలు ఆమె మొహంలో అతడికి స్పష్టంగా అగుపడ్డాయనది. తన కష్టాలలో (అసలు సుఖాలంటూ లేవుగా మరి) పాలుపంచుకొని, ప్రతిమాయి ధైర్యము చెబుతూ. ఇంతవరకు తనకు అండగావున్న అర్ధాంగి, తన్ను విడిచి వెళ్ళిపోతుందన్న భావం రావడంతో అతడి హృదయం వెన్నలా ద్రవించింది. బావురుమంటూ ఏడ్చేవాడేకాని ఆపుకున్నాడు

బాబు ప్రక్కన వచ్చి కూర్చొన్నాడు డాక్టరు అన్న మాటలు అతడి చెవిలో గింగురు మంటున్నాయి. "ఆమె బ్రతకడం కష్టం రోగం ముదిరింది. అయినా నే వ్రాసి ఇచ్చిన ఈ మందులు వాడి చూడండి. ప్రయత్నం మనది ఫలితమిచ్చేది ఆ భగవంతుడు."

డాక్టరు పెదవి విరచినపుడే తన గుండె గుభేలుమంది. అయినా ఆమెను బ్రతికించుకోవాలని, సర్వవిధాల ప్రయత్నించాలని అనుకొన్నాడు, ప్రయత్నం ఫలించలేదు. ఆమె చనిపోతుంది, ఆమెలేని బ్రతుకు తనకెందుకు. మరి ఈ బాబు, వాడా? ఎక్కడైనా, బిచ్చగాడిలానైనా బ్రతగలడు. వాడి బ్రతుకినాడు బిచ్చగాడి కంటె హీనంగానే ఉందిగదా

తను జీవితంలో ఏమి సాధించలేక పోయాడు. ఎవ్వరిని సంతోషపెట్టలేక పోయాడు. తను సుఖపడలేక పోయాడు. అడుగడుగునా ఆర్థికమైన ఇబ్బందులలో చిక్కుకొని, శారీరకంగా, మానసికంగా కృంగిపోయాడు, శెట్టి అతడి మనసులో మెదిలాడు, ప్రాణాలు ఎగిరిపోతున్నాయని చెప్పినా, 'పైస' కే ప్రాధాన్యత ఇచ్చి, 'ప్రాణం" అంటే నిర్లక్ష్య భావం చూపిన శెట్టి డబ్బివ్వనని తనను చీదరించుకున్నాడు.

తుదకు తన భార్యను రక్షించుకోలేకపోతున్నాడు అతడి ఆలోచనలు రకరకాలుగా పోతున్నాయి. 'ఆమె' మృత్యువుతో పోరాడుతూ జయించలేక చనిపోతుంటే, ఆమె అనుభవించే బాధ, ఆమె మొహంలో అగుపించే 'విషాద' దృశ్యాలు రేఖలు తనూ చూడగడు. అతను ముందుగా జీవితం చాలించాలి. ఈ జీవితంపై రోతపుట్టింది ఇక తనుండి చేసేది సాధించేది ఏమిలేదు.

బాధతో భావోద్వేగంతో బయటికి నడిచాడు. ఎక్కడికి? ఎందుకని?... నిరుత్సాహం పెనవేసుకొని, బాధలతో శరీరం మెలికలు తిరుగుతూ ఇంటే అసహాయుడైన మానవుడు చేసే పనికొరకు. జీవితం చాలించడానికి మళ్ళీ మానవలోకం అగపడకుండా, మరోలోకాన్ని చేరడానికి వెళ్ళాడు.

అర్ధరాత్రి. వాతావరణం బాగులేదు కావున విద్యుత్తు ఆగిపోయింది అంతా చీకటిగా ఉంది. ఆ గ్రామానికి చేరువగా ప్రవహించే చెఱువుదగ్గరకు అతనికాళ్ళు అప్రయత్నంగా సాగిపోతున్నాయి

కొద్దిదూరం వెళ్ళాడో, లేదో, వీధిదీపాలు మళ్ళీ వెల్గాయి తన నెవరైనా చూస్తున్నారేమో అని అటూ . ఇటూ చూశాడు తన పిచ్చిగాకపోతే అర్ధరాత్రి తనను చూసేవాళ్ళెవరుంటారు అని అనుకున్నాడు కాని అలా చూడటంలో అతడికళ్ళు ఒక ప్రక్కకి ఆకర్షింపబడ్డాయి. అరనిముషం ఆగి, ఆలోచించి, అటు వైపు కళ్ళాడు.

అక్కడ. నేలపై కొన్నిరూపాయినోట్లు అగుపించాయి. ఆ చీకటిలో వెల్గినవీధి దీపాల్లా, అతడి హృదయంలో ఆశాజ్యోతి వెలిగింది ఆ డబ్బు తీసుకోవడానికి సిద్ధపడ్డాడు కాని మళ్ళీ ఆగేడు తను చేసేది పొరపాటా? ... అని ప్రశ్నించుకొన్నాడు తను దొంగతనం చెయ్యడంలేదే? ఎవరో ఈడబ్బు జారవిడుచుకొని ఉంటారు. తనీడబ్బు తీసుకోనక పోయినా, మరెవరైనా తీసుకొంటారు తనకిప్పుడు


అవసరంగా ఉంది. అయినా అమాదిరి తీసుకోవడం కూడా "పొరపాటే" నేమో అని భావించాడు. ఆవేశంలో ఎక్కువ ఇక ఆలోచించలేకపోయాడు. తనివృడు 'తప్పు - ఒప్పులు' లెక్కబెట్టడం తగదని, మెల్లిగావంగి. డబ్బులు చేతిలో తీసుకొన్నాడు, వది

# శశిలేని నిశి

— సాంధ్య

కోటుకలా చీకటి
లోకాన్ని ఆవరించింది
కటిక వాని గుండె కూడా
బీటపడే లాగున
దూరంగా నక్కల ఊళ
దరిదాపుల గూండా కూళ
భారంగా గడిచెను కాలం
భయంగా నడిచెను కాలం
కీచురాళ్ల గోల
చీకటి కన్నాల్లోపల
పీడ నీడల్లోని దేశం
నిశి, చీకటి సందేశం
శశి మదిలో, ఆవేదన,
అమావాస్యలా
మానవ ఘోరకృష్ణ దాచరుల
ఖడ్గవృష్టి కోసం
శోణిత దిగాంధులైన నిరస్త
నిఖిల దోషాంధకారుల
సమష్టి సృష్టి
ఇది దేశం
ఇది సందేశం
చీకటిలోని ఈ దేశం
అమ్మా...
ఈ శశిలేని నిశిలో
నాకు, నాలాంటి వాళ్లకు
పరిచ్యుతులకు, తిరస్కృతులకు
బహిష్కృతులకు...
దారేది....? తల్లీ...
ఈ శశిలేని నిశిలో
జితాసువులై, చ్యుతాశయులై,
హృతాశ్రయులై, హతాశులై
మిగిలాం.

# ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రాంగణం



ఫోటో : పి. నారద, హైదరాబాద్.

"పదిరూపాయల" నోట్లు ఉన్నట్లు గ్రహించాడు. తన భార్య మందులకు సరిపోతుందని సంతోషిస్తూ మెల్లగా ఇంటివైపు నడకసాగించాడు.

కాని మరో అరనిముషంలో "పోలీసు" విజిల్సు వినబడ్డాయి. పోలీసులు తనను చుట్టుముట్టాయి. తను పట్టుబడిపోతున్నాడు. ఏమిచేయాలో తెలియటం లేదు. కళ్ళు తేలవేసి, అలాగేనిలిచి చూస్తున్నాడు వింతగా. తను గ్రహించాడు ఎవరో దొంగలు "దొంగవస్తువులు" పడేసి పారిపోయారని. తను తీసుకొన్న డబ్బులుగూడ దొంగలే పారేసి ఉంటారని, పిడుగుపై దెబ్బపడడంతో, కళ్ళుమూతలు పడ్డాయి.

కళ్ళు తెరచేసరికి, తను ఇనుపకటకటాలమధ్య ఉన్నట్లు గ్రహించాడు. అభయకుకూడ విధి తనను మోసగించింది. తను నేరం చేయలేదు. ఎవరో డబ్బులుపడేసి ఉంటారని. అత్యంత అసహాయ స్థితిలో ఉన్నవాడుగాబట్టి ఆడబ్బులు తీసుకొన్నాడు. కాని అతడి అంతరాత్మ "నీవు చేసింది నేరమే" "నీకు తగినశిక్ష లభించిందిలే" అని ఆక్రోశించింది. గుండె అవిసేలా ఏడ్చాడు. ఆపనిచేస్తున్నపుడు తన మానసికస్థితి ఎలాంటిదో ఎవ్వరూహించ గలరు! అప్పటి తన ఆవేదన ఎవరు కనిపెట్ట గలరు...?

ఉదయమవుతూనే, పోలీసు ఇన్స్పెక్టరు అడిగిన ప్రశ్నలవల్ల విజం తనకు తెలిసింది. పోలీసు ఇన్స్పెక్టరు యెదుట "న్యాయం మూర్తీభవించిన వాడులా" శెట్టికూర్చొని ఉండటంచూసి గతుక్కుమన్నాడు.

నిన్నటిరోజున దొంగతనం జరిగింది శెట్టి ఇంటిలోనే అని, శెట్టి ఆవిషయం టెలిఫోనులో పోలీసులకు తెల్పడంతో, వారు రావడం, దొంగలు ఈ విషయం గ్రహించి, దారిలోనే వస్తువులపడేసి పారిపోవడం, తను విధివశాత్తు ఆ విషవలయంలో చిక్కుకోవడం జరిగింది.

శెట్టితనను కొరకొరా చూశాడు. ఆ చూపులో, కోపం, ఈసడింపు, ఏవగింపు మిళితమైఉన్నాయి. శెట్టి ఇన్స్పెక్టరుతో చెప్పాడు. తను ఉదయం అతడి దగ్గరికివచ్చి అప్పు అడిగానని, అతడు ఇవ్వనందుకు ఈ పనికి పాల్పడ్డానని. తనే దొంగతనం చేశానని తెల్పడానికి మంచి సాక్ష్యం ఉంది. తను దొంగను కానని ఎంత చెప్పినా ప్రయోజనం లేదని తెలుసుకొని, నోరు మెదపకుండా ఉన్నాడు. విధి చేసే విధానాలు ఇలాంటివని కుమిలిపోయాడు.

తన భార్య ఎలావుందో ఆమెకీ విషయం తెలుస్తుందా? ఒకవేళ తెలిస్తే, ఎంత బాధపడుతుంది. ఆమె ఎంతటి ఆదర్శ జీవి, ఆమెకున్న ఆశయాలు, నాగరికులమని చెప్పుక తిరిగే నేటి విద్యార్థినులైన మహిళలలో ఎక్కడా అగపడవు. కాని నేటి నవ నాగరికత సమాజంలో అలాంటి "ఆశయాల" తీవ్రతను జీవించే అర్హతలేదని ఆమెకు తెలియదా? తెలుసు, కాని ఒకరు ఎదో చేశారని అందరూ అదే మార్గము అనుసరించడం కాదని. అది అర్థవంతమే అని ఆమె అంటుంది, కూతురుకు "పన్నెండు సంవత్సరాల ప్రాయంలో పెళ్ళి చేస్తుంటే, ఆమె ఎలా నిరాకరించిందో ఎంతగా పోరుపెట్టిందో తనకీనాడు ఇంకా జ్ఞాపకంఉంది. ఆమెను ఆనాడు ఎంతగా వేడుకోవాల్సివచ్చిందో, చెప్ప వీలుగాదు. ఆశయాలు, ఆదర్శాలు, కూతురి పెళ్ళి విషయంలో ఉంచుకోవద్దని దాని జీవితంలో అది పెళ్ళి చూ పెరు గ కుం డా చేయవద్దని తన ఆ ఆదర్శాలతో దాని జీవితం నాశనం చేయడమే అవుతుందని, ఇంకా ఎన్నోవిధాల కోరాడు. చివరికెలాగో కూతురిపెళ్ళి చేశాడు. అంతటి ఆదర్శమూర్తిగాబట్టే ఆమెను తనుదేవతలా ఆరాధించాడు.

'నాన్న' అన్నపిలుపుతో ఉలికిపడి, కటకటాల గుండా చూశాడు. "బాబు." నీళ్ళునిండిన కళ్ళతో దగ్గరగావచ్చి నిలబడ్డాడు. వాడిరాకను తను గమనించనే లేదు.

"బాబు" అని బావురుమన్నాడు. కొన్ని క్షణాలు గడిచిన తరువాత "అమ్మ కెలాగుందిరా" అని అడిగేడు.

నాన్న! అమ్మ "మీరు ఎక్కడికి వెళ్ళారని" ఈ రోజు ఉదయం అడిగింది.

ఏంటి! మీ అమ్మ మాట్లాడిందిరా! అంటూ

[మిగతా 23 వ పేజీలో]

బస్సుదిగాడు శివానందం.

బుర్రుమని దుమ్ము లేపుకుంటూ వెళ్ళిపోయింది బస్సు.

* * *

ఎలా ! తనదగ్గిర డబ్బులేదు, యింటికి వెళ్ళటం ఎలా ? యిదే ప్రశ్న శివానందాన్ని వేధిస్తోంది. ఆలోచిస్తూ అడుగులు వేస్తున్నాడు శివానందం. దూరంగా ఎవరో వస్తున్నాడు... అదే.. రామం.. తన మిత్రుడు, శివానందానికి సంతోషముంచుకు వచ్చింది. యింతటి కష్టసమయంలో క్రొత్తచోట తన చిన్ననాటి మిత్రుడు కనిపించడం అదృష్టం కాదా! యిలా అనుకుంటుండగానే రామం దగ్గరకు రానేవచ్చాడు.

"ఓ! శివం! నువ్వా ఏమిటి సంగతులూ? ఏం పనిమీద వచ్చావు? ఎక్కడకు వెళుతున్నావు?" యిలా ప్రశ్నమీద ప్రశ్న కురిపించాడు రామం.

వీటన్నిటికీ క్లుప్తంగా సమాధానాలు చెప్పాడు శివానందం.

రామం ఏమేమిటో చెబుతూ నడుస్తున్నాడు. శివానందం మెదడు పదే పదే ఆలోచిస్తూంది "రామాన్ని డబ్బు అడగటం ఎలా" అన్నది ఒక్కటే.

'సరే! వస్తారా!" అంటూ పోతోతున్నాడు రామం. యిక ఆగలేకపోయాడు శివానందం. "ఒరే! రామం" పిలిచాడు.

"ఏమిట్రా" చూశాడు రామం.

"ఏం లేదు ఓ పది రూపాయలుంటే..." వాక్యం పూర్తిచేయకముందే రామం ముఖం ముడుచుకు పోయింది. అప్పటిదాకావున్న ఆప్యాయతా, ప్రేమా అంతరించాయి. అదోలా ముఖం పెట్టి,

"సారీ...నా దగ్గర అదనంగా డబ్బేమీలేదు" అనేసి నెమ్మదిగా జారుకున్నాడు రామం.

తలగొట్టేసినట్లు ఫీలయ్యాడు... శివానందం మనసంతా గజిబిజిగా అయింది... బస్టాప్‌లో జరిగిన సంఘటన, తన వాగుడూ, గుర్తుకువచ్చాయి ఛా!... తను ఎన్నినీతులు పలికాడు, ఎంత నీచంగా మాట్లాడాడూ!... బిచ్చగాళ్ళంతా 'సొసైటీపై పారసైట్స్' అనేవాళ్ళందరినీ బజారుల్లో పందుల్లా కాల్చిచంపాలనీ వాగాడు. తను యిప్పుడు చేసిందేమిటి రామాన్ని బిచ్చం అడిగాడు.. తను సోషల్ పారసైట్ కాదూ? తనను మాత్రం బజారులో నిలబెట్టి కాల్చి పారెయ్యొద్దూ...? ఛా! యీ నోటికి బుద్ధిలేదు. అంటూ తనను తానే తిట్టుకున్నాడు శివానందం.

కడుపులో పేగులు అరుస్తున్నాయి. ఆకలవుతోంది, జేబులు వెతుక్కున్నాడు. అయిదు పైసల బిళ్ళ... ఏమొస్తుంది దాంతో... ఆకలిబాధ ఎలాంటిదో మొట్టమొదటిసారిగా అనుభవానికి వచ్చింది శివానందానికి.

ఏడుపొచ్చినంత పనయింది, నెమ్మదిగా అడుగులువేస్తూ బస్టాప్ దగ్గరకు వచ్చాడు. బస్టాప్ బిచ్చగాళ్ళ కేకతోటి, ప్రయాణీకులతోటీ రద్దీగా హడావుడిగావుంది.

బాబూ! పైసా యివ్వవూ! అంటూ శివానందం దగ్గర చేయి సాచాడు ఓ ముసలతను.

అతనివైపు తేరి పారచూశాడు శివానందం. అతనికి అరవయి ఏళ్ళు పైనే వుంటాయి. పేదరికానికి వారసుల్లాగా బయటికి కనిపిస్తున్నాయి ఎముకలు, శిధిలమైన మానవత్వపు ఛాయలు అతనిముఖంలో కనిపిస్తున్నాయి.

అతని చేతిలో తనదగ్గరవున్న అయిదు పైసల బిళ్ళ ఉంచాడు శివానందం, అతనిలో అవ్యక్తం లేని మహశ్శాంతి గోచరించింది." చల్లగ వర్ధిల్లు బాబూ' అంటు నిండుమనసుతో దీవించి మరొకర్ని యాచించడానికి వెళ్ళిపోయాడు ఆ ముసలతను.

బస్టాప్‌లోకి వచ్చాడు శివానందం. సిగరెట్ త్రాగాలనిపించింది. జేబులు వెతుక్కుంటే నలిగిపోయిన ఓ సిగరెట్ కనిపించింది. తీసి నోట్లో ఉంచుకుని అగ్గిపెట్టకై ప్రక్క వ్యక్తిని అడిగాడు అతను తీసియిస్తూ క్రితంవరకూ బ్రహ్మాండమైన ఉపన్యాసం దంచారే. మరి సిగరెట్ కొనుక్కోగలవారు. అగ్గిపెట్టె బిచ్చం అడుక్కోవటం ఎందుకు" అదోలా చూస్తూ గొణిగాడా వ్యక్తి

చెప్పున చెంపమోగినట్లుఫీలయ్యాడు శివానందం. తన అదృష్టాన్ని వెతుక్కుంటున్నట్లు తను బసు ఎక్కినచోట వెతుకుతున్నాడు పిచ్చిగా శివానందం.

బాబూ! ఏమిటి వెతుకుతుండారు. ఎవరిదో గొంతు వినిపించడంతో తలెత్తి చూశాడు శివానందం దిగ్భ్రాంతి చెందాడు అతను ఒక గంట క్రితం తను నిర్దాక్షిణ్యంగా తన్నిన కుర్రాడు.

"నా పర్సు పోయింది" గొణిగాడు.

యిదేనా బాబూ, అంటూ ఓ పర్సు చూపించాడు పసివాడు

ఆత్రంగా తలెత్తి చూశాడు శివానందం సంతోషానికి మేరలేదు. అదే తనపర్సు... దొరికింది .. గబుక్కున అతని చేతిలోంచి గుంజుకున్నాడు. శివానందం, లెక్కెట్టుకున్నాడు. నోట్లన్నీ సరిగ్గా వున్నాయి

యిందాకమీరు బస్ ఎక్కేటప్పుడు పడిపోయింది. అంటున్నాడా పసివాడు.

తలెత్తి ఆ పిల్లవాడి కళ్ళల్లోకి తొంగిచూశాడు. వాడు పసివాడు. వాడిలో కళ్ళలో నిర్మలత్వం వుంది. వాడు పరిపూర్ణ మానవత్వాన్ని ఆకళింపు చేసుకున్న మనిషి.... యిలా ఆలోచనలనుంచి తేరుకుని ఆ పిల్లవాడికి "యిందా" అంటూ ఓ పది యివ్వ చూపాడు.

"వద్దుబాబూ ! పది రూపాయలు వద్దు ! పైసా చాలు...అంత డబ్బు నా దగ్గర వుంటే దొంగతనం చేసేనని కొడతారు...' చెబుతున్నాడా పసివాడు.

శివానందం ఆలోచించలేకపోయాడు. వీడే నిజమైన మనిషి ! వీడు అల్పసంతోషి ... తను మనిషికాదు, తనలో మానవత్వం మచ్చుకైనాలేదు. తను పారసైట్...తనను బజారులో నిలబెట్టి కాల్చి పారేయాలి

తెల్లటి ఖరీదైన గుడ్డల మాటున మలినం మలినపు గుడ్డల మాటున మహా పవిత్రత ... హే భగవాన్ ఈ సృష్టి ఏది...అనుకుంటూ అతని చేతిలో ఓ పది రూపాయలు నోటు కుక్కి చరచర నడచి క్షణంలో కనుమరుగైపోయాడు శివానందం.



# పంతులు పార్వతిరావు

[20 వ పేజీ తరువాయి]

ఆశ్చర్యంగా అడిగాడు.

అవును నాన్న ! ఎక్కడికి తెచ్చారో తెలియదన్నాను. కొద్దిసేపటి తర్వాత, మన వీధిలో ఉన్న కొందరువచ్చి, అమ్మకు చెప్పారు. "మీరు దొంగతనం చేశారని.అందుకని మిమ్మలను జైలుకు తీసుకెళ్ళారని. అందుకే అక్కడ ఇక ఆగలేక. మీ దగ్గరకు వచ్చేశాను నాన్న.

బాబు ! అని అరిచాడు పంతులు పార్వతిరావు బాబు, నే దొంగతనం చేయలేదురా. ఎవరో చేసిన దొంగతనం నాపైన పడిందిరా. నేను దొంగగా మారి పోయానని,మీ అమ్మ కుమిలిపోయి ఉంటుందిరా ! త్వరగా ఇంటికి పరుగెత్తరా. అమ్మతో నిజంచెప్పు తను నేరస్థుడను కానని, విధి తనపై వక్రించడంవల్ల ఆ నేరం తనపైకొచ్చిందని, తనెలా పట్టుబడింది వాడికిచెప్పి పంపాడు.

బాబు పరుగెత్తుతూ వచ్చాడు, అమ్మా! అమ్మా అంటూ ఏదో చెప్పాలని అమ్మదగ్గరకు వచ్చాడు. కాని ఆమె ఎంతకూ మాట్లాడకపోవడంతో బిక్కమొహంవేసి అలాగే నిలబడ్డాడు.

న్యాయం, నీతి, సత్యం, సమానత్వం, సహోదరత్వం, సహాయ దృక్పథం లేని ఈ మానవ లోకంపై ఏవగింపుతో, తుదకు భర్త కూడా నైతికంగా దిగజారిపోయాడన్న బాధతో తన ఆశయాలకు, ఆదర్శాలకు అనుగుణమైన లోకమేదో వెతుక్కొంటూ బయలుదేరిందా ఆదర్శమహిళ. శాశ్వతంగా మానవలోకానికి వీడ్కోలు చెప్పిందా 'దేవత."

★